క్లుప్తంగా

సింహగర్జన విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కౌటాల: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 10న నిర్వహించే బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘం భవనంలో సింహగర్జన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. సంఘం నాయకులు నారులే వానుపటేల్, లాహుకుమార్, నాందేవ్, ప్రశాంత్, సునీల్, లక్ష్మణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద బీసీల సింహగర్జన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, నాయకులు లాహుకుమార్, మహేశ్, మల్లేశ్, నారాయణ, అంజన్న, శంకర్, సత్తయ్య పాల్గొన్నారు.

చింతలమానెపల్లిలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

చింతలమానెపల్లి: మండలకేంద్రంలో బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. 32 మందికి వైద్యాధికారి అజ్మీర రాజ్‌కుమార్ వైద్య పరీక్షలు చేశారు. 9 మంది నుంచి రక్తన మూనాలు సేకరించారు. జ్వరలక్షణాలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ ఇందిర, ఏఎన్ఎం మీనా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు

కాగజ్‌నగర్‌టౌన్: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్ప ఖరారైన సందర్భంగా ఆయన్ను ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కరస్పాండెంట్లు కలిశారు. గురువారం ఆయన నివాసంలో శాలువతో సత్కరించారు. కరస్పాండెంట్లు తాజుద్దీన్, సురవర్ధన్, సంజయ్ సింగ్, బి.రాజేంద్రప్రసాద్, సోనీ ఖురేషి, జితేష్, వసీం, నానయ్య, మేరాజ్, అజార్, కైలాష్, ప్రసాద్, స్నేహాంషు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని హడ్కో కాలనీకి చెందిన జంజిరాల శ్రీనివాస్‌కు సీఎం సహాయనిధి ద్వారా రూ.60 వేలు ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి తన కార్యాలయంలో గురువారం లబ్ధిదారునికి అందజేశారు. నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ భరోసాగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిర్పూర్ బరిలో అనిల్ కుమార్

ఆసిఫాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచేందుకు ఓయూ జేఏసీ నాయకుడు అనిల్ కుమార్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పీసీసీకి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, సభ్యులు ముగ్గురు పేర్లను ఎలక్షన్ కమిటీకి పంపినట్లు అనిల్ తెలిపారు.

హోంగార్డు కుటుంబాన్ని ఆదుకోవాలి

కాగజ్‌నగర్‌టౌన్: ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న హోంగార్డు రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గుల్లపెల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2017లో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ హోంగార్డులను పర్మినెంట్ చేస్తానని మాట ఇచ్చి విస్మరించారన్నారు. కానిస్టేబుల్‌తో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులను పర్మినెంట్ చేయాలన్నారు. మల్లికార్జున్, సాయిరాం పోల్కర్, మహేశ్, వేణు, చౌహాన్ పృథ్వీరాజ్, శేఖర్ పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

కాగజ్‌నగర్‌రూరల్: పోలీసులు మీకోసంలో భాగంగా మండలంలోని కొత్తసారసాల గ్రామంలో గురువారం యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. సీఐ నాగరాజు, ఈజ్‌గాం ఎస్సై రమేశ్ కుమార్, నాయకుడు పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉట్టికొట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు



బెజ్జూర్‌లో..



దహెగాంలో..

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



దహెగాంలో స్తంభం ఎక్కి ఉట్టి కొడుతున్న యువకులు

శ్రీకృష్ణాష్టమి వేడుకలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థలు, పలు సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఈ వేడుకలు జరిగాయి. పాఠశాలల విద్యార్థులు గోపిక, చిన్నికృష్ణుని వేషధారణతో సందడి చేశారు. పలుచోట్ల ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కెరమెరిలోని శివాలయంతోపాటు మోడి, బారేమోడి, ఖైరీ గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి పాల్గొన్నారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి ఉట్టి కొట్టారు. గ్రామాల ప్రజలు ఆమెను సన్మానించారు. - సాక్షి నెట్‌వర్క్

- సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లాకేంద్రంలోని యాదవ సంఘం భవనంలో జెడ్పీటీసీ నాగేశ్వర్‌రావు ఎంపీపీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగు టీమ్‌లు పాల్గొనగా వాంకిడి మండలం ఖమాన టీం సభ్యులు గెలుపొందారు. విజేతలకు నాగేశ్వర్‌రావు తరఫున రూ.10,116 నగదు బహుమతి ప్రదానం చేశారు. అంతకుముందు బాపునగర్ నుంచి ర్యాలీగా ప్రత్యేక వేషధారణలో కృష్ణుని చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ అలీబిన్, సర్పంచ్ భీమేష్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.
- కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.12 గ్రామ పంచాయతీలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.
- కాగజ్‌నగర్‌లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు పాల్గొన్నారు. సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. వారిని సభ్యులు వేర్వేరుగా సన్మానించారు.
- దహెగాంలోని ఉట్టి కొట్టె వద్ద పలువురు పోటీ పడ్డారు. ఇందులో ఐదు టీంలు పాల్గొనగా విజేతగా మండల కేంద్రానికి చెందిన గుర్ల ప్రకాశ్ విజేతగా జట్టు నిలిచింది. విజేతలకు 10,116 నగదు బహుమతిని అందజేశారు. నిర్వాహకులు ధనుంజయ్, మల్లేష్, సంజీవ్, సురేష్, ప్రదీప్, రాపర్తి రమేశ్ పాల్గొన్నారు.



కెరమెరి: పూజలు చేస్తున్న జెడ్పీ చైర్పర్సన్



గోలేటిలో..



కాగజ్‌నగర్‌టౌన్: పూజలు చేస్తున్న రావి శ్రీనివాస్



కెరమెరి: మోడి ఆశ్రమపాఠశాలలో..



కాగజ్‌నగర్ రూరల్: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనప్ప



కౌటాల: కన్నెపల్లిలో కృష్ణుడి వేషధారణలో..



బాలాజీ అనుకోడలో



పెంచికల్‌పేట్: కొండపల్లిలో శ్రీకృష్ణుడికి పూజలు



ఆసిఫాబాద్: చిన్నికృష్ణ, గోపికల వేషధారణలో..

భారత్ జోడోయాత్ర సంబురాలు



ఆసిఫాబాద్‌లో ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు



జైనూర్‌లో..

ఆసిఫాబాద్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ జోడోయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు జిల్లాకేంద్రంలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మర్సకోల సరస్వతి, పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు గుండ శ్యాం, మండల అధ్యక్షుడు మసాదే చరణ్, నాయకులు అసద్, శివరాం నాయక్, జమీర్, కళావతి, మెకర్తి శ్రీనివాస్, పిప్రి మహేశ్, జాడి సురేశ్, గంగారాం, బాలు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలోని రాంనగర్ నుంచి రాణి దుర్గావతీ కూడలి వరకు టీపీసీసీ సభ్యుడు రాథోడ్ గణేశ్ ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర నిర్వహించారు. ముందుగా అన్నాభావు సాఠే, ఛత్రపతి శివాజీ మహారాజ్, కుమురం భీం, అంబేద్కర్, రాణి దుర్గావతి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కోటేశ్వరరావు, బాబు పఠాన్, శేక్ ఇస్లాం, మహేశ్ ఉన్నారు.

భగీరథ కార్మికుల వినూత్న నిరసన



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న భగీరథ కార్మికులు

కెరమెరి: తమ సమస్యల సాధన కోసం మిషన్ భగీరథ కార్మికుల చేపట్టిన సమ్మె గురువారానికి ఆరో రోజు చేరింది. ఆయా పంప్ హౌజ్‌ల వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. మిషన్ భగీరథ సంఘం మండల అధ్యక్షుడు బుడ్డయ్య మాట్లాడుతూ కార్మికులు ఆందోళనలు చేస్తే యాజమాన్యం నుంచి వచ్చే బెదిరింపులకు భయపడబోమన్నారు. కార్మికులకు వెంటనే ఐదు నెలల వేతనాలు విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి



మాట్లాడుతున్న రావి శ్రీనివాస్

కౌటాల: కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం లేదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు 24 గంటల పాటు విద్యుత్ అందిస్తున్నామని ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్‌ను అందించడం లేదని ఆరోపించారు. చినుకు పడితే గ్రామాలు చీకటిమయంగా మారుతున్నాయని తెలిపారు. కరెంట్ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో వందన శ్రీనివాస్, బొర్కుట్ విఠల్, కస్తూరి సత్యానారాయణ, రాంకుమార్, రవి, జానీ, హన్మంతు, బాలు పాల్గొన్నారు.

దారి ఇలా.. నడిచేదెలా?



బెజ్జూర్: మండల కేంద్రం నుంచి ఎలుకపెల్లి, చిన్నసిద్దాపూర్ వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బురదమయంగా మారింది. చిన్న సిద్దాపూర్ గ్రామ సమీపంలో వాగుపై నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్డును కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మించడంతో రోడ్డుపై ప్రజలు కాలినడకన సైతం వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి.

ఘనంగా తీజ్ ఉత్సవాలు



తీజ్ బుట్టలతో యువతులు, గ్రామస్తులు

రెబ్బెన: మండలంలోని కైరిగూడలో లంబాడీలు గురువారం తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. 9 రోజుల పాటు నియమ నిష్టలతో పూజలు చేసిన తీజ్ బుట్టలను గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సమీప గుండాల వాగులో నిమజ్జనం చేశారు. చివరిరోజు జగదాంబదేవి ఆలయం వద్ద నిలిపి సంప్రదాయ ఆటాపాటలతో మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం డప్పువాయిద్యాల నడుమ గుండాల వాగులో తీజ్ బుట్టలను నిమజ్జనం చేశారు. గ్రామస్తులు ఇందల్, గణపతి, మంగిలాల్, శంకర్, రవీందర్, శంకర్, వసంతరావు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. బంజార యువతులు తీజ్ బుట్టలతో గ్రామ పటేల్, కారోబారి, గ్రామ పెద్దలతో తీజ్ బుట్టలను చూపిస్తూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆశపల్లి యువ నాయకుడు జాదవ్ ధరమ్‌సింగ్ ఉన్నారు.

సర్వశిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

ఆసిఫాబాద్‌రూరల్: సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సర్వశిక్ష ఉద్యోగులు గురువారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులను ముస్తాబు చేసి దీక్ష శిబిరానికి తీసుకొచ్చారు. చిన్నారులతో కలిసి ఆందోళనలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనాలు అందక కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నగేశ్, సంతోష్, రమేశ్, మోహన్, సందీప్, మహేశ్, సంతోష్, నగేశ్, ధర్మయ్య, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సౌకర్యాలు కల్పించాలి

రెబ్బెన(ఆసిఫాబాద్): సింగరేణి డిస్పెన్సరీకి వచ్చే రోగులు, సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి డిస్పెన్సరీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిస్పెన్సరీ ఆవరణలోలోని మరుగుదొడ్లు, వాష్‌రూములు, ఫర్నిచర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిస్పెన్సరీ ద్వారా ఏరియాలో పనిచేసే ఉద్యోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. అలాగే డిస్పెన్సరీకి వచ్చేవారికి వసతులు మెరుగుపర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీజీఎం సివిల్ సతీష్‌బాబు, డీవైపీఎం తిరుపతి, వైద్యులు స్టాలిన్‌బాబు పాల్గొన్నారు.

ఆదివాసీ సర్పంచుల సమావేశం

జైనూర్: మండలంలోని మార్లవాయి గ్రామంలో గురువారం జైనూర్, లింగాపూర్, సిర్పూర్(యూ) మండలాలకు చెందిన ఆదివాసీ సర్పంచులు సమావేశమయ్యారు. సమాజ సేవ, గిరిజన విద్యార్థులో చదువులో వెనుకబడటం, ఆర్థిక స్థితిగతుల గురించి చర్చించా రు. ఏజెన్సీ గ్రామాల్లో సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని నిర్ణయించారు. సర్పంచు ల సంఘం మండల అధ్యక్షులు మడావి భీంరావు, జాలీంషావు, కనక జ్యోతిరాం, సర్పంచులు మెస్రం రాహుల్, కనక ప్రతిభ, వీణా బాయి, గిరిజబాయి, మెస్రం నాగోరావు, కుమ్ర శ్యాంరావు, గోవింద్ రావు, లక్ష్మణ్, గుణాజీ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయాక స్పందిస్తారా ?

- తాత్కాలిక చర్యలు చేపట్టని అధికారులు
- భయంభయంగా వాగులు దాటుతున్న ప్రజలు
- ఏటా ఇబ్బందులు



లక్మాపూర్ వాగు దాటుతున్న ప్రజలు



అనార్‌పల్లి వాగు దాటుతున్న ప్రజలు

కెరమెరి: ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. వంతెనలు లేక వర్షాలకు వాగులు పొంగడంతో రాకపోకలు సాగించలేని పరిస్థితి. అత్యవసర సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగులు దాటుతున్నారు. అయినా అధికారులు తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రాణం పోయాకనే స్పందిస్తారా ? అంటూ లక్మాపూర్, అనార్‌పల్లి వాగు అవతలి గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. గడిచిన నాలుగు రోజుల నుంచి వానలు దంచికొట్టడంతో వాగులు పొంగుతున్నాయి. ఫలితంగా గ్రామాల ప్రజలు భయం భయంగా వాగు నీటిని దాటుతూ కెరమెరికి చేరుకుంటున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకి రాని పరిస్థితి. మండలంలో ఎక్కడో ఓచోట వర్షాలు కురిస్తే ఈ వాగుల్లో భారీగా నీరు చేరుతోంది. ప్యాంటు, చొక్కా విప్పి, చెప్పులు, ఇతర వస్తువులు చేతుల్లో పెట్టుకుని వాగులు దాటాల్సిన పరిస్థితి. రోగులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం లక్మాపూర్, అనార్‌పల్లి వాగు అవతల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సంఘటనలతో కలగని కనువిప్పు..

జూలై 30న ఈనెల 6న అనారోగ్య కారణంగా చిన్నారులను ఒంటి చేత్తో పట్టుకుని వాగు దాటించిన సంఘటన మనందరిని బాహుబలి సినిమాను గుర్తుచేశాయి. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని గతనెల 1న ఆరుగురు మంచంపై పడుకోబెట్టి వాగును దాటించారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో కనువిప్పు కలగడం లేదు. ఇంకా నేటికి ఎలాంటి తాత్కాలిక ఏర్పాట్లు చేయకపోవడంతో వాగు అవతల గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని లక్మాపూర్ వాగుపై నిర్మిస్తున్న వంతెన 2016లో రూ.3 కోట్లతో ప్రారంభమై 2017లో పూర్తి కావల్సి ఉంది. పిల్లర్లు నిర్మించి ఐదేళ్లు గడుస్తున్నాయి. ముగ్గురు కాంట్రాక్టర్లు మారినా ఫలితం లేకుండా పోయింది. అనార్‌పల్లి వాగుపై 2016లో రూ.5 కోట్ల నిధులతో ప్రారంభమైన వంతెన పనులు 2018కి పూర్తి కావల్సి ఉంది. కాని ఇప్పటివరకు రెండు వంతెన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. అనార్‌పల్లి వాగు పై నుంచి కరంజివాడ, బోరిలాల్‌గూడ, జన్కాపూర్ తదితర గ్రామాల ప్రజలు కెరమెరికి రావాలంటే ఈ దారి వెంటే రావాలి. కాని ప్రస్తుతం వాగు పొంగి ప్రవహించడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు.

రోప్ వే ఏర్పాటు చేయాలి



లక్మాపూర్ వాగు దాటాలంటే తాత్కాలికగా రోప్ వేను ఏర్పాటు చేయాలి. వర్షాలు తగ్గే వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టాలి. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అనార్‌పల్లి వాగుపై ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి.

– రాథోడ్ శేరావు, సర్పంచ్ అనార్‌పల్లి

ఎమ్మెల్యేకు సత్కారం

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు ఎమ్మెల్యే ఆత్రం సక్కును జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం సత్కరించారు. మండలంలోని మారుమూల గ్రామమైన వాడిలొద్ది వంతెన నిర్మాణానికి రూ.10.48 కోట్ల నిధుల మంజూరుపై హర్షం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం గంగారాం, నాయకులు షాకు, లక్ష్మణ్, కురు తిరుపతి, మారుతి, గుణవంత్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని అడ గ్రామానికి చెందిన ఆడె శ్రీనిత్య ఎంబీబీఎస్‌లో సాటు సాధించిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆమెను సన్మానించారు. నాగోశ శంకర్, నికోడె రవీందర్, ఆదె మారుతి, శెండె సోమేశ్, మారుతి పాల్గొన్నారు.